# భక్తి

భక్తి అంటే ఏమిటి? భగవంతుని యెడల ఆసక్తి. మన భక్తి ఎలా ఉండాలి?

## 1. నిష్కళంకముగా ఉండాలి

యాకోబు 1:27 - నిష్కళంకం అంటే, కళంకం లేనిది. ఇట్టి భక్తిగలవారు దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి యిబ్బందులలో పరామర్శిస్తారు మరియు ఈ లోక మాలిన్యం అంటకుండ బతుకుతారు (యోబు 4:6)

## 2. శక్తి గల్గిన భక్తిగా ఉండాలి

యోబు 4:6 - ఎలిఫజు ప్రత్యుత్తరం ఇస్తూ - నీ భక్తి నీకు ధైర్యాన్ని పుట్టించదా? అంటూ ప్రశ్నిస్తున్నాడు. భక్తులైన వారు శక్తి గలిగి ఉంటారు. శక్తిగలవాడు ధైర్యవంతుడౌతాడు,

## 3. సంతుష్టి సహితమైన దైవభక్తి కల్గి ఉండాలి

1 తిమోతి 6:6 - సంతుష్టి కల్గిన దైవభక్తి గొప్ప లాభసాధనం. ఈ లాభము భౌతికం కాదు. ఆత్మ సంబంధమైనది, దేవునిపై భక్తితో పాటు, భౌతిక వస్తువుల పట్ల ఆశను తగ్గించుకోవడం ద్వారా గొప్ప లాభం కలుగుతుందని బావించడం. ఒకనికున్న దురాశ వాన్ని పేదరికంలోకి నెట్టి వేస్తే, మరొకనికున్న సంతృప్తి వాన్ని ఐశ్వర్యవంతుణ్ణి చేస్తుంది

## 4. ప్రేమగల్గిన భక్తి

( 2పేతురు 1:7 )ఎవడైనా నేను దేవున్ని ప్రేమిస్తున్నానని చెప్పి, సహోదరుని ద్వేషిస్తే వాడు అబద్ధికుడు - 1యోహాను 4:20; సహోదర ప్రేమంటే ఒకరి బారాన్ని మరొకరు భరించడం - గలతీ 6:2